

# ప్రశ్న

'ఆర్తి'

సంజీవి కూచున్న అరుగు ముందునుంచి ఓ లారీ వెళ్లింది. అంతకుముందు ఓ బండి వెళ్లింది. వాటి రెండింటికీ మధ్య ాలుగు పందు లెళ్లాయి ... అన్నిటినీ ాశాడు.

ఈ మధ్య స్కూళ్లు లేకపోవటంవల్ల ోచన ఎక్కువైంది సంజీవికి. దీని ంచిదానిగురించి...అనేకాదు, అన్నిటి ంచి. గడియారం పన్నెండు గంటలే ుకు కొట్టాలి? పదమూడు గంట ుకు కొట్టకూడదు? ఇలా. రాత్రిళ్ళు లేని అనవసర ప్రశ్నలతో ఓ అర గంట తండ్రిని చంపుకు తింటున్నాడు కూడా...

స్కూలు లేకపోవటం మొదట్లో సరదాగా ఉంది సంజీవికి. ఉంచనుకుని స్కూలుకు వెళ్ళటం, లేదని చెప్పేటప్పటికి హోలోమని గుంపుగా బయటికిరావటం, కాస్సేపు రోడ్డుమీద అందరితోపాటే అరుస్తూ తిరగటం. కాని రాను రాను ఏంతోచక చిరాకు ఎక్కువయింది. 'అసలు స్కూళ్ళు ఎందుకు మూసేయటం?' అదే తండ్రి నడిగితే ఏవేవో చెప్పాడు. ఆ చెప్పింది నచ్చలేదు సంజీవికి...

తనకి స్కూలుకి వెళ్లాలని లేనిరోజున స్కూలు మూసేయమంటే వీళ్ళు మూసేయ నప్పుడు, వాళ్ళు వద్దన్నప్పుడుకూడా తను మానేయటం ఏంబాగుండ లేదనిపించింది. "అసలు కుర్రాణ్ణని అందరూ చిన్న తనంగా చూస్తున్నార" నిపించింది సంజీవికి...

ఇటువంటి ఆలోచనల్తోనే లారీ వెడు తుంటే చూశాడు. అందులో ఇటుక లున్నాయి.

"లారీ ఇటుకల్ని తీసుకెడుతోంది" అనుకున్నాడు...

కాస్సేపటికి ఇంకో బండొచ్చింది. దాన్నిండా దూలాలున్నాయి. వీధి మలుపు దగ్గర ఆగిపోయింది బండి.

బండివాడు ఇంకో ముగ్గురు మీదికి విసురుతున్నారు దూలాల్ని ... చిత్రంగా చప్పుడవుతోంది.

అరుగు దిగి గబగబా పరిగెట్టు కెళ్ళాడు సంజీవి. అలా ఓ దూలంమీద ఇంకో దూలంపడి కొద్దిగా పైకి ఎగరటం బలే బాగుంది సంజీవికి ... చాలా సేపు చూశాడు.

ఇంటికెళ్ళి భోంచేసిన తర్వాత మళ్లీ వచ్చాడు. రోడ్డు మలుపు తిరగ్గానే విశా లంగా ఖాళీస్థలం ఉంది. కొంతమంది చిన్నచిన్న గోతులు తవ్వి దూలాలు పాతున్నారు.

'ఎవరిదేనా పెళ్లేమో' అనిపించింది సంజీవికి.

మర్నాడుకూడా చూశాడు. పెద్ద షామియానా వేశారు. ఓ పక్క ఎత్తుగా బల్లలూ అవీ పేర్చి మండపంలా తయారు చేశారు. ఇదన్నీ చూట్టం మంచి కాల క్షేపంలా తోచింది సంజీవికి.

సాయంత్రంవరకూ చూసేటప్పటికి ఎవరి పెళ్లో, ఏమిటో తెలుసుకోవాలని పించింది.

నెమ్మదిగా, పొద్దున్నించి పనిపాటలు చేస్తున్న వాళ్ళమీద అజమాయిషీ చేస్తున్న ఒకాయన దగ్గరకెళ్లి నిలబడ్డాడు.

నెమ్మదిగా అడిగాడు.

"ఏదేనా పెళ్ళాండీ!'' అని...

అతను ఓ క్షణం ఆశ్చర్యంగా చూసి నెమ్మదిగా నవ్వాడు. అవునన్నట్టు తలూ పాడు. తరవాత "గాంధీగారి పెళ్లి" అన్నాడు మళ్ళీ నవ్వుతూ...

తిరిగి ఇంట్లోకి వచ్చేవరకు ఆలోచన సాగుతూనేఉంది సంజీవికి. గాంధీగారి గురించి పాఠాల్లో చదువుకున్నాడు. ఆయన్ని గాడ్సే కాల్చిచంపేసింది కూడా చదువుకున్నాడు. 'మరి చచ్చిపోయిన గాంధీగారి పెళ్ళేమిటి?'...ఎంత బుర్ర బద్దలుకొట్టుకున్నా అర్థంకాలేదు. "నాన్న గార్ని అడగాలి రాత్రికి'' అనుకున్నాడు.

రోజూ ఈ మధ్యన సంజీవి అడు తున్న ప్రశ్నలకి చిరాగ్గాఉంది ర నాథానికి. ఆఫీసులో వచ్చిరాగానే డిక్కుడు చంపటంతో కోపం క వస్తోంది. కాని పన్నిండేళ్ళ ఆ వయః తెలుసుకోవాలన్న కుతూహలం ఉం

ముందు ముందు సంజీవికి బాగా ఉపయోగ పడుతుందని ఓపిగ్గా సమాధానాలు చెప్తున్నాడు. కాని...

..."నాన్నగారూ...మన వీధి చివర వేపు గాంధీగారి పెళ్ళి చేస్తున్నారు" అన్నప్పుడు నవ్వొచ్చింది రంగనాథానికి. నవ్వాడుకూడా...

తండ్రి నవ్వు చూసి చిన్నబుచ్చుకున్నాడు సంజీవి.

వాడు చిన్నబుచ్చుకోవటం చూసి అన్ని సంగతులు విడమర్చి చెప్పాడు రంగనాథం.

అది గాంధీగారి పెళ్ళికాదని...ఆయన నూరవ జన్మదినోత్సవ సందర్భంగా జరుపుతున్న ఉత్సవమని, ఇంకా గాంధీగారి గురించి కొన్ని వివరాలు చెప్పాడు.

అన్నీ విన్న సంజీవి ... మరి గాంధీగారి ఈ ఉత్సవం ఎవరు చేస్తున్నారని అడిగాడు.

"గాంధీగారి అభిమానులు" అన్నాడు ఏం చెప్పాలో తోచక రంగనాథం... "గాంధీగారి అభిమాను లెవరని" తడుముకోకుండా సంజీవి అడుగుతాడని తెలుసు.

అందుకనే కులమత భేదంలేని వాళ్ళు, ...బద్ధం ఆడనివాళ్లు, నీతినిజాయితీల మీద ...రవం ఉన్నవాళ్లు...ఇలాంటి వాళ్లంతా ...నకి అభిమానులని విడమర్చి ...ప్పాడు రంగనాథం.

* * *

...ర్నాడు సంజీవి బలవంతంవల్ల, ...రం సెలవకావటం మూలంగా ...వితో కలిసి వెళ్ళాడు రంగనాథం.

కొందరు రాజకీయ నాయకులు... పదవిలో ఉన్నవాళు, లేనివాళ్లు, ఖద్దరు బట్టల్లో మెరిసిపోతూ వచ్చారు. గంభీరంగా ఉపన్యాసాలిచ్చారు. ఉత్సవం గొప్పగా జరిగింది.

ఆ ఉత్సవాన్ని అంత జయప్రదంగా నిర్వహించిన నరిసింహులికి, వెంకటరావుకి, సోమయాజులుగారికి అందరూ అభినందనలు తెలిపారు.

కాని రంగనాథానికి భయంవేసింది... సంజీవి ఆ ప్రశ్న అడుగుతాడేమో అని.

గాంధీగారి అభిమానులు చేస్తారన్నావుగా ఉత్సవం...నల్లబజారు వ్యాపారంలో చేయితిరిగిన వెంకట్రావు, గుడంబా వ్యాపారంలో దిట్ట నరిసింహులు, నిత్యం ప్రతిదానికి నక్కజిత్తులతో అబద్ధాలని అవలీలగాఆడే ఛాందసుడు సోమయాజులుగారు, ఎందుకు చేశారు ఉత్సవం అని.

గాంధీగారి అభిమానులు అంటే ఆయన చెప్పినవి నోటితోటే ఉపన్యసించి, చేతల్లో ఆయనకి దూరంగా ఉండేవారా అని.

కాని సంజీవి అడగలేదు. పన్నెండేళ్ళ సంజీవికి వాళ్ళగురించి ఏమి తెలియదు. ఏదో పెళ్లి చూసినట్టే చూశాడు ఈ ఉత్సవాన్నికూడా...కాని తెలివైన కుర్రాడికి జవాబు చెప్పాల్సొచ్చే తండ్రిగా, ఆ ప్రశ్నలు సంజీవి అడక్కపోయినా రంగనాథం భయపడ్డాడు. భయపడి తొందరగా సంజీవిని తీసికెళ్లిపోయాడు అక్కడనుంచి.